
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
ఆదివారం 17 ఆగస్టు 2025


# భక్తుల భాగస్వామ్యంతో గోవులను రక్షించుకుందాం





– మన సంస్కృతిని కాపాడుకుందాం – టిటిడి ఈఓ జె.శ్యామల రావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మన వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతా స్వరూపాలైన గోవులను భక్తుల భాగస్వామ్యంతో రక్షించుకోవడం ద్వారా భారతీయ హైందవ సంస్కృతిని కాపాడుకుందామని టిటిడి ఈవో జె.శ్యామల రావు ఉద్ఘాటించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలలో శనివారం గోకులాష్టమి సందర్భంగా గో పూజ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ భారతీయ హైందవ సంప్రదాయంలో గోవులకు విశేషమైన స్థానం ఉందన్నారు. శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో మొత్తం 2,789 గోవులు ఉన్నాయని, అందులో 1827 ఆవులు, 962 ఎద్దులు, 7 ఏనుగులు, 5 గుర్రాలు–5 ఉన్నట్లు తెలిపారు. ప్రతి రోజు తిరుమల, తిరుపతి, తిరుచానూరు గోశాలల్లో, అలిపిరి వద్ద గల సప్త గో ప్రదక్షిణ మందిరంలో "గోపూజ" నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతిరోజు తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో పూజా కైంకర్యాల నిమిత్తం దేశవాళీ గోవుల పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని గోశాల నుండి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు దైవ కార్యక్రమాలకే కాకుండా టీటీడీ పరిధిలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండే భక్తులకు, చంటి బిడ్డలకు, వృద్ధులకు, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, క్యాంటీన్లు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకు ప్రత్యేకంగా పాలను సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు. మిగతా 2లో..

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించండి



**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడులో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం శివాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా చిత్తూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవీ ప్రసాద్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉమా శంకర్ . అసోసియేషన్ నాయకులు మిగతా 5లో..

# 20తో ముగియనున్న తుది విడత అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**

ఏపీఈఏపీ సెట్–2025 కౌన్సిలింగ్లో భాగం గా ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి తుది విడతలో సీట్లు సాధించిన విద్యార్థులు ఈనెల 20వ తేదీలోపు ఆయా కళాశాలలో ప్రవేశాలు పొందాల్సి ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే సీట్లు పొందిన అభ్యర్థులకు సాంకేతిక విద్యా మండలి సమాచారం అందించింది. దీంతో ఇంజనీరింగ్ ప్రవేశాలు దాదాపు ముగిసినట్టే. కానీ జిల్లాలో సుమారు 9 ప్రైవేటు కళాశాలల్లో సీఎస్ఈ, ఈసీఈ తప్ప మిగిలిన బ్రాంచీలలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని 2 ప్రభుత్వ, 2 డీమ్డ్ వర్సిటీలు, 5 అటానమస్, 11 ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 23,080 సీట్లు ఉండగా, ఇప్పటి వరకు 17,759 సీట్లు మాత్రమే భర్తీ అయినట్లు సమాచారం. మరో 5వేల సీట్లకు పైగా ఖాళీలు ఉన్నట్లు సమాచారం.



- కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొదటి సారి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

## ఘనంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న
# 116 జయంతి మహోత్సవం

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, "సర్దార్" అనే బిరుదుతో ప్రసిద్ధి చెందిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడని, ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారు. స్ఫూర్తిదాయక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాలు మిగతా 5లో..

నమ్మకము, నాణ్యమైన వైద్య సేవలే మా ప్రమాణాలు ...
BONE CARE
BOTH HOSPITAL
Multi Super Speciality Hospital ...
కొర్లగుంట రోడ్డు, బోత్ హాస్పిటల్ రోడ్డు, శ్రీనివాసం కాంప్లెక్స్ వెనుక, తిరుపతి. Ph: 0877-2241777
24 hrs EMERGENCY SERVICES
అత్యవసర వైద్యసేవలు
• యాక్సిడెంట్ కేసులు, ట్రామా కేసులు
• పాయిజన్, పాముకాటు, విష జ్వరములు
• అత్యాధునిక వైద్య సదుపాయాలు కలిగిన అత్యవసర వైద్య విభాగము
డా॥ యన్.టి.ఆర్. వైద్యసేవ మరియు EHS ద్వారా నగదు రహిత నాణ్యమైన వైద్యం అందించబడును
EHS
డా॥ పసుపులేటి హరి ప్రసాద్
D.Ortho., DNB Ortho., M.Ch.(Ortho)
Chairman - Both Hospitals

## గోవాగవర్నర్‌కు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేత

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** గోవాగవర్నర్ అశోక్ గజపతి రాజును శనివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం కలసి శాలువా కప్పి సన్మానించి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. గోవాలో జరిగిన నాయి బ్రాహ్మణసామాజికవర్గ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన రుద్రకోటి సదాశివం గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సారంగపాణి, సంజయ్ గోవ్కర్, ఎం.నారాయణ, ఎం.చంద్రశేఖర్, టి.శ్రీనివాస్, పి.వెంకటరమణ సుఖదదేవి, రూప్ కరణ్ డినోడియా, సుర్లాకర్ పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వనవేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది



## ఘనంగా రాజనాలబండ తిరునాళ్లు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం వెంగళపల్లి పంచాయతీలో గల సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం తిరునాళ్లు ప్రారంభమయ్యాయి. లక్ష్మీనరసింహస్వామి కొండపైన ఉదయం 6 గంటల నుండి స్వామివారికి అభిషేకము రాజనాలబండ వద్ద వీరాంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి కొండపై సాయంత్రం వరకు భక్తులు నడిచి వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ముడుపులు చెల్లించారు. రాత్రి అఖండ జ్యోతిని వెలిగించారు. రాత్రి శ్రీ వీరాంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే రాజనాల బండపై అన్నమయ్య సంకీర్తనలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో రాజనాల బండపై పండుగ వాతావరణం నెలకునింది.



## సుబ్రహ్మణ్యస్వామికి సారె సమర్పించిన ఐరాల లోకేష్ రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాకాల మండలం ఊట్లవారిపల్లిలో ఆనందగిరిపై వెలసిన శ్రీవల్లిదేవసేనసమేత సుబ్రమణేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కాంగ్రెస్‌పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ ఐరాల లోకేష్‌రెడ్డి దంపతులు, కుటుంబసభ్యులు పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి ఒక్కరు సిరిసంపదలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వారిని ఆహ్వానించి సత్కరించారు. అలాగే పురోహితులు తీర్థ ప్రసాదాలను అందించి ఆ జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాకాల కాంగ్రెస్‌నాయకులు నారాయణస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం



**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** కేవిబి పురం మండలం కొండల్లో ఆదవరం గ్రామం ఎంపిఎస్ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 10:30 నుంచి 12:30 గంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు చంద్రప్ప కంటికి సంబంధించిన అన్ని సమస్యలను పరీక్షలు చేశారు. వారికందరికీ ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపులో హాస్పిటల్ నర్సులు భవానిప్రియ రవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వి.దొరస్వామి హాస్పిటల్ కోఆర్డినేటర్. ప్రగతి సంస్థ ప్రభాకర్. సభ్యులు గుణశేఖర్ , కుమార్ రత్నం గ్రామ సర్పంచి రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆడికృత్తిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఆడికృత్తిక పర్వదినం వేడుకగా జరిగింది. ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం మూల వర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో ఉన్నత లక్షణాలు పెంపొందుతాయి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం వల్ల విద్యార్థులకు ఉన్నత విలువలు పెంపొందుతాయని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల ప్రాగణంలో ఇటీవల తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో ఉత్తీర్ణులైన స్కౌట్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, సేవా నిరతి, దేశభక్తి వంటి ఉత్తమ లక్షణాలు అలవరిచేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. తృతీయ సోపాన్, రాజ్యపురస్కార్ వంటి సర్టిఫికెట్స్ పొందిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలకు 0.05 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అనంతర ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి, తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్‌లో ఉత్తీర్ణులవడానికి కృషి చేసిన స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.రఫీ, మునిరాజ, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.




## భక్తుల భాగస్వామ్యంతో గోవులను రక్షించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

పిండ మార్పిడి విధానం ద్వారా మేలు రకమైన దేశవాళీ గోజాతిని అభివృద్ధి చేసేందుకు టీటీడీ – శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయంతో చేసుకున్నామన్నారు. ఇప్పటి వరకు పిండ మార్పిడి విధానంలో 47 మేలు రకమైన "సాహివాల్" జాతి దూడలు జన్మించినట్లు తెలిపారు. ఉత్తమమైన దేశవాళీ గోజాతి పరిరక్షణలో భాగంగా, ఇప్పటివరకు 539 దేశవాళీ గోవులను దాతల సహకారంతో తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర గోసంరక్షణశాలకు తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం మరో 500ల దేశవాళీ గిర్, కాంక్రేజ్, థార్పార్కర్, రెడ్ సింధీ తదితర ఆవులను దాతల సహకారంతో ఎస్వీ గోశాలకు తీసుకురానున్నట్లు చెప్పారు. టీటీడీ దేశవ్యాప్తంగా 195 ఆలయాలకు ఉచితంగా ఆవు, దూడలను అందించినట్లు తెలిపారు. అదేవిధంగా టీటీడీ అనుబంధ ఆలయాలలో "గుడికో గోమాత" పథకం ద్వారా గోశాల నుండి అందించిన గోమాతలకుభక్తులు నిత్యం గోపూజ నిర్వహిస్తున్నారన్నారు. గోశాలలో రూ.12.25 కోట్లతో ఎస్వీ పశుదాణా తయారీ కేంద్రం" ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇందులో గోశాలలలో ఉన్న దేశవాళీ గోవుల ఆరోగ్య పరిరక్షణ, అధిక పాల ఉత్పత్తికి అవసరమైన, నాణ్యమైన మేలు రకపు సమతుల్య పశుదాణానుఉత్పత్తి చేసి, సరఫరా చేయడం జరుగుతోందన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, పోషణ, నిర్వహణ, సంతానోత్పత్తి, సంక్షేమ కార్యకలాపాలపై విలువైన సలహాలు, సిఫార్సులు అందించేందుకు, టిటిడి గోశాలలో జరుగుతున్న సాధారణ కార్యకలాపాలను మరింత మెరుగుపరచడానికి గోశాల నిపుణులు కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ముందుగా టిటిడి ఈఓ గజరాజులకు పండ్లు అందించిన అనంతరం వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి గోమందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులు హరికథా పారాయణం చేయనున్నారు. గోశాల సంచాలకులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సివి అండ్ ఎస్ఓ మురళీకృష్ణ, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ సి.దివాకర్ రెడ్డి ఇతర అధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## టీటీడీ స్థానిక ఆలయాల్లో గోకులాష్టమి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడి స్థానిక ఆలయాల్లో శనివారం గోకులాష్టమి ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుచానూరులో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా వున్న శ్రీకృష్ణ స్వామివారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా ఉదయం శ్రీకృష్ణస్వామివారి మూలవర్లకు అభిషేకం, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం రాత్రి 7గంటలకు స్వామి వారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. తరువాత గోపూజ, గోకులాష్టమి ఆస్థానం జరిగింది. అదేవిధంగా ఆగష్టు 17న ఉట్లోత్సవంను పురస్కరించుకొని మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4గంటల వరకు స్వామి వారికి స్నపన తిరుమంజనం, సాయంత్రం 6.15 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు.

**గోవిందరాజస్వామివారి ఆలయంలో....** తిరుపతి గోవిందరాజస్వామి వారి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా సాయంత్రం 4.30 గంటలకు శ్రీకృష్ణ స్వామివారికి అభిషేకం, పురాణ పఠణం, ఆస్థానం నిర్వహించారు.

**నారాయణవనంలో...** నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం, శుద్ధి జరిగింది. సాయంత్రం 5.30 గంటలకు శ్రీకృష్ణ స్వామివారికి అభిషేకం, అనంతరం గోకులాష్టమి ఆస్థానం, నివేదన నిర్వహించారు. ఆగష్టు 17న ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకు శ్రీ కృష్ణస్వామివారి వీధి ఉత్సవం, సాయంత్రం 5 గంటలకు ఉట్లోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.

## ఘనంగా గోకులాష్టమి వేడుకలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్య భామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా శనివారం ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల కొలువు అర్చన మొదటి గంట సర్వదర్శనం ఉత్సవలకు పాలు పెరుగుతేనే హరిద్రవం చందనం పసుపుతో కూడిన స్నాపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద ఆస్థానం, ప్రాణపట్టం, సర్వదర్శనం, బొబ్బిలి సంస్థానం చెందిన వివికె.రంగా రావు వారి వారసులైన మహేష్ కుమార్ వారిచే ఆలయం వద్ద నృత్య నివేదన, కార్వేటినగరం రాజుల సంస్థాన కాలం నుంచి సుప్రసిద్ధ కవి వాగ్గేకారులు సారంగపాణి ప్రముఖ పదకవితా పితామహుడు అన్నమాచార్యుల పదములకు జవాళి నిత్య నివేదన ప్రదర్శించారు. అతనికి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. చిన్నారులు కృషిని వేషధారణలో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద శుద్ధి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవి, ఆలయ అధికారి నరేష్ కుమార్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు శబరి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



## స్వచ్ఛంధ సంస్థ కార్యవర్గం బాధ్యతులు స్వీకరణ




**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న రోటరీ భవనంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్య వర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులుగా ఎన్ బాలకృష్ణం రాజు, కార్యదర్శిగా వై రమణారెడ్డి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ రామచంద్ర రెడ్డి శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. సంస్థ ప్రెసిడెంట్ ఎన్ బాలకృష్ణ రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకు మానవతా స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, వివి రెడ్డి, అశోక్ చక్రవర్తి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, వాసు గౌడ్, బాష, రోటరీ, లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 21న డిఆర్‌డబ్ల్యు కాలేజ్ నందు మెగా జాబ్



**గూడూరు, మేజర్‌న్యూస్:** డిఆర్‌డబ్ల్యు కళాశాలలో నిర్వహించే జాబ్ మేళాలో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం క్యాంపు కార్యాయలంలో జాబ్ మేళా కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రం ముందంజ లో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతోమందికి స్కిల్స్ నేర్పించి ఉపాధి కల్పిస్తున్నారు. అధికారంలోకి రాగానే నారా లోకేష్ బాబు యువతకు 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్థానని మాటిచ్చారు. అందులో భాగంగానే ప్రతి నెల ఎపిఎస్ఎస్‌డిసి ద్వారా జాబ్ మేళా నిర్వహించి యువతకు అవకాశం కల్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజకవర్గంలో 7 సార్లు జాబ్ మేళా నిర్వహించి దాదాపుగా 520 మందికి పైగా ఉపాధి కల్పించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 21వ తేదీన గూడూరు పట్టణం లోని డిఆర్‌డబ్ల్యు కాలేజ్ నందు 16 కంపెనీ లతో దాదాపుగా 680 వేకన్సీ తో జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. ఈకార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం, పల్లమాల అనిల్, చెరుకూరు పద్మజ, వేళ్లపాళెం సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ పురం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా శోభన్ బాబు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం చెందిన జనసేన పార్టీ చెందిన మండల పార్టీ అధ్యక్షులు శోభన్ బాబును ఎస్ఆర్ పురం మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ శోభన్ బాబు ఎంపిక చేశారు. ఇతని ఎంపిక పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ మరియు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్, ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం. థామస్ హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే నా కుటుంబానికి,నా జనసేన కుటుంబానికి స్నేహితులకు, ముఖ్యంగా కార్వేటి నగరం మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు.ఈ పదవిని ప్రజా సేవకు అంకితం చేస్తూ రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో కృషి చేస్తానని మాటిస్తున్నాను.

## ఉత్తమ సేవలకు గుర్తింపు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి హారతి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నిస్సాంత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ ప్రశంసా పత్రాన్ని ఆమె అందుకున్నారు. నేపథ్యంలో పుత్తూరు ఎక్సైజ్ అధికారులు సిబ్బంది ఆమెను అభినందించారు.

## పుత్తూరులో వీధి కుక్కలను పట్టిన మున్సిపాలిటీ సిబ్బంది



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవలి రోజులుగా వీధి కుక్కల సంచారం పెరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కార్వేటినగరం రోడ్డు, కృష్ణానగర్, లక్ష్మీనగర్, వేదవ్యాస స్కూల్, కాలనీల్లో కుక్కల విరివిగా తిరగడం వల్ల కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, శనివారం పశుసంవర్ధక శాఖ సహకారంతో ప్రత్యేక హస్బెండరీ వాహనం ద్వారా వీధి కుక్కలను పట్టుకున్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రజల భద్రతకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, మున్సిపాలిటీ తరపున నిరంతరం చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలను మున్సిపాలిటీకి వెంటనే తెలిపాలని ప్రజలను కోరారు.

## గోసంరక్షణ నిధికి విరాళం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఆధ్వర్యంలో గోవుల సంరక్షణకు ఏర్పాటు చేసిన నిధికి శనివారం దాతలు విరాళం అందజేశారు. గుంటూరుకు చెందిన అద్దేపల్లి దీప్తి మహేశ్వరి దంపతులు గోసంరక్ష నిధికి రూ. 1,11,116 విరాళం అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు దర్శనం ఏర్పాటు చేసి వేతపండితుల ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# జాతీయ జెండా చూస్తే ఎందుకంత ద్వేషం జగన్‌మోహన్‌రెడ్డి?

**- చిత్తూరు జిల్లా టిడిపి నాయకుల సూటి ప్రశ్న**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిన్న జరిగినటువంటి 79వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కనీసం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనకుండా తన యొక్క అహంకారాన్ని అహంభావాన్ని మరొకసారి చాటుకున్నారు. 79వ స్వతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని తన కార్యాలయంలో తన మాజీ సలహాదారుడైన సజ్జల రామకృష్ణారెడ్డి చేత జెండా ఎగర వేయించి... తాడేపల్లిలో తన నివాసంలో ఉంటూ కూడా ఆవిష్కరణ కార్యక్రమాన్ని బహిష్కరించడం, కనీసం ఒక జెండా వందనం కూడా చేయలేనటువంటి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర రాజకీయాలకు అర్హుడు కాదని చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు దుయ్యబట్టారు. దేశం స్వతంత్రం కోసం వందలాది, వేలాదిమంది స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాల్ని, సర్వస్వాన్ని త్యాగం చేసి దేశానికి స్వతంత్రం తెచ్చిపెడితే కనీసం ఆ యొక్క స్వతంత్ర సమరవీరుల యొక్క పోరాటానికి చిహ్నంగా జండా ఆవిష్కరణలో కూడా పాల్గొనక పోవడం తన యొక్క నిజస్వరూపాన్ని మరొక్కసారి జగన్మోహన్ రెడ్డి చాటుకున్నారు. అసలు జగన్మోహన్ రెడ్డి ఈ భారత దేశంలో పుట్టాడా అని అనుమానం కలుగుతుంది? ఎంతసేపు ధనార్జన, దోపిడీ తప్పించి మరొక ధ్యాస లేని జగన్మోహన్ రెడ్డి మువ్వన్నెల జెండాని, స్వతంత్ర సమరయోధులను అవమానపరచడమే అవుతుంది. మరోపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట చెప్పినట్లుగా ఇచ్చిన హామీ ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్ పథకాలన్నీ కూడా అమలు చేస్తుండటంతో తీవ్రమైనటువంటి నిరాశకు కూడా లోనై జండా ఆవిష్కరణగా కార్యక్రమాన్ని జగన్మోహన్ రెడ్డి బహిష్కరించారు. సమావేశంలో కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షులు మేషక్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ ఒక్కటే : ఎమ్మెల్యే డాక్టర్ పాశిం

**- ప్రమాద బీమా పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా ఉండేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం చిల్లకూరులోని జ్యోతి వే బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యత్వం తీసుకుని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామానికి ,చెందిన పోలుబోయిన చిన్నయ్య భార్య పోలుబోయిన శేషమ్మకు బీమా సొమ్మును ఎమ్మెల్యే అందచేశారు. ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శేషమ్మ భర్త చిన్నయ్య దుర్మరణం చెందారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడైన చిన్నయ్యకు ప్రమాద బీమా కింద మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ ఎపుడూ అండగా ఉంటుందని ఎంఎల్ఏ పేర్కొన్నారు. పేదల అండతోనే తాను గెలుపొందానని వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బల్లవోలు గ్రామం నుంచి 400 మంది కార్యకర్తలు చాకిర యశ్వంత్, వినయ్‌కుమారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పారట్ఈలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, తానంకి నానాజి, జానికిరామిరెడ్డి, పట్టీభిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, సతీష్‌యాదవ్, మేకల కుమార్, బూధనం రామచంద్రరావు, సతీష్‌రెడ్డి, గండాల లీలావతి, చిరంజీవి, మునిశేఖర్‌గౌడ్ పసల వెంకటేశ్వర్లు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడి పశువులలో ఎద క్రమబద్ధికరణ పథకం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చూలు కట్టని పశువుల పోషణ రైతులకు ఆర్థికంగా భారమైన వ్యవహారం పశువు ప్రతీ ఏడాదీ ఈనితేనే రైతులకు లాభదాయకం చూలునిలవని ఎదకు రాని పశువులను గుర్తించి అవి చూలు కట్టేలా చెయ్యడానికి వాటికి కొంత మేర దాణా ఖనిజలవణ మిశ్రమము, లవణ మాత్రలు, మరియు హార్మోను ఇంజక్షన్లూ తదితర మందులను 50 శాతము సబ్సిడీపైన రైతులకు అందిస్తున్నట్లు నారావారిపల్లి పశు వైద్య అధికారి డాక్టర్ కే .వంశీ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను చూలుపశువులుగా తయారుచేయడానికి ఉద్దేశించిన పథకమే ఈ ఎదక్రమబద్ధీకరణ కార్యక్రమము. ఈ పథకము రెండవ విడతలో 130 మంది పాడిరైతులకు చెందిన 220 పశువులకు 4.5 టన్నుల సమీకృత దాణా, డీవార్మింగ్ మాత్రలు, మినరల్ మిక్చర్, మినరల్ మాత్రలు, ఆంటీబయాటిక్ మాత్రలు హార్మోను ఇంజక్షన్లూ అందిచడం జరుగుతుంది ఈ పథకములో రైతు తన వాటా గా 400 రూపాయలు చెల్లిస్తే రైతుకు 1100 రూపాయల విలువైన వివిధ రకాల ఇన్ పుట్లు అందించడం జరుగుతుంది ఈ పథకము ద్వారా 4 విడతలలో సుమారు 1000 పశువులను చూలు కట్టించాలని సంకల్పం ఈ పథకము ద్వారా ఈనిన పశువుల ద్వారా అదనంగా రోజూ 4200 లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది తద్వారా సంవత్సరానికి 73 లక్షల అదనపు అదాయం రైతులకు చేకూరుతుంది అని ఆయన తెలిపారు.

## అన్నదాన పథకానికి విరాళం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు అవుతున్న అన్నదాన పథకానికి శనివారం దాతలు విరాళం అందజేశారు. కుమార్ దేవం గ్రామానికి చెందిన కాసాని శ్రీహరి గౌడ్ దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిత్యాన్నదాన పథకానికి రూ. 1,00,116 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు దర్శనం ఏర్పాట్లు చేసి, వేద పండితుల ఆశీర్వచనం ఇప్పించారు.

## కన్నుల పండువగా చౌడేపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామికి ఉదయాన్నే విశేష అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. పట్టణం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పట్టణ పెద్దల ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యంగా స్వామి వార్ల ఉత్సవ విగ్రహాన్ని శేష వాహనంపై ఉంచి ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ గ్రామ కమిటీలు కీలకంగా పని చేయాలి.



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ లో గ్రామ కమిటీలు కీలకంగా పని చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన శనివారం జాండ్లవారి పల్లి, చెంచమరెడ్డి గారి పల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ కమిటీలు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించడం పై ప్రజలకు తెలియజేయాలన్నారు. బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రజలు మోసం చేసిన కుటుంబ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రాబోవు రోజులలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు పెద్ద పీఠ వేస్తామని తెలిపారు. దీనిని కార్యకర్తలు దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, హరినాథ రెడ్డి, రామనారాయణరెడ్డి, రాజేంద్ర, రామ నారాయణ రెడ్డి, కుమార్ రెడ్డి, కిరణ్, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న నేటి యువతకు స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య సమర యోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం, జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాననిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. ఆయన చూపిన ఆత్మీయత, త్యాగం, పోరాటస్ఫూర్తిని యువత తమ జీవితాలలో ఆచరించాలని



కలెక్టర్ పిలుపునిచ్చారు. బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి వరుసలో ముందు ఉండాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలహీనవర్గాలకి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నదని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పదంలో ముందుండాలన్నారు. అనంతరం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు మాట్లాడుతూ బీసీ కులాలను మొట్టమొదట గణన చేసిన వ్యక్తిసర్దార్ గౌతు లచ్చన్న అని తెలిపారు. 1909 ఆగస్టు 16న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే సామాజిక చైతన్యం కలిగి స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నాడు. అతను బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగార వాసంతో పాటు అనేక సార్లు జైలు జీవితం అనుభవిం చాడు. అనేకసార్లు ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు సేవలందించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న చూపిన మార్గం, చేసిన త్యాగం, సాధించిన విజయాలు ఈరోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయన్నారు. చిత్తూరు పట్టణంలోని ఇరువారం నందు వచ్చే సంవత్సరం లోపల కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మిస్తామన్నారు. అదేవిధంగా చిత్తూరులో గౌత లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, గౌడ హాస్టల్‌కు స్థలం మంజూరు చేయాలని గౌడ సంఘం నాయకులు కోరారు. వీటిని కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పన్నికుల క్షత్రియుల కార్పొరేషన్ చైర్మన్ సిఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడ చైర్మన్ హేమలత, నగర మేయర్ ఆముద, మొదలియార్ అధ్యక్షులు త్యాగరాజన్



బీసీ సంక్షేమ అధికారులు రబ్బాని, బీసీ లీడర్లు, సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి కృష్ణమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపిగౌడ్, చిత్తూరు జిల్లా టిడిపి ఈడిగా బీసీ సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు చిత్తూరు నగర ఈడిగ గౌడ సంఘం అధ్యక్షులు ఆపరాల వినోద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుసా జనార్దన్ గౌడ్, యాలపల్లి దీనదయాల్ గౌడ్, గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నీరజార్చుల గౌడ్, కొత్తపల్లి రెడ్డప్ప గౌడ్, తారక్ గౌడ్, దొరబాబు గౌడ్, తంబయ్యగౌడ్ మండలగౌడ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### హరోం హర వేల్మురుగ నామస్మరణతో మార్మోగిన

# షణ్ముఖ సుబ్రమణ్యా స్వామి ఆలయం





**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక మృత్యుం జయశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీషణ్ముఖ స్వామి ఆలయం హరోం హర వెల్ము రగ నామస్మరణతో మా ర్మో గిం ది. మండల వ్యాప్తంగా భక్తులు కృత్తిక కావిల్లు తీసుకొని వచ్చి షణ్ముఖ సుబ్ర మణ్య స్వామి ఆల యంలో చెల్లించుకు న్నారు. పుర వీధుల లో భక్తిశ్రద్ధలతో కావిళ్లను భుజంపై ఉంచుకొని ప్రదర్శనగా ఆలయం వద్దకు వచ్చారు. అదేవిధంగా శరీరానికి స్వామివారి సూలాలు గుచ్చుకొని భక్తి పరవంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తులు చేరుకోవడంతో కిక్కిరిసి పోయింది. ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు, మహేశ్వర స్వామి, కుమారస్వామిలు శ్రీ వల్లి దేవసేన శ్రీ షణ్ముఖ స్వామికి విశేష పూజలు అలంకరణ నిర్వహించారు. ఆలయ అధికారులు అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# శ్రీకాళహస్తి కృష్ణుడు సేవలో వైసీపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణ మందిరంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావుయాదవ్, శ్రీవారి సురేష్, సాధనమున్న రాయల్, బుల్లెట్ జయ శ్యామ్, కంట ఉదయ్‌కుమార్, ఫరీద్ పీఎం చంద్ర,పఠాన్ ఫరీద్, పెరుమాళ్ చౌదరి, వెంకటేశ్వర్లు, బాల, జీవీకే రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పవన్‌కు ఉత్తమ ప్రశంసా పత్రం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు సర్కిల్ పరిధిలో గిరిపేట్, సర్కిల్‌లో అసిస్టెంట్ లైన్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న శామ్యేల్ పవన్ తన కర్తవ్యనిబద్ధత, సేవా తత్పరతతో గుర్తింపు పొందారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, డివిజనల్ ఇంజనీర్ మునిచంద్ర ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శామ్యేల్ పవన్ విద్యుత్ శాఖలో చేరిన నాటి నుండి ప్రామాణిక సేవలతో సహచరుల, అధికారి వర్గాల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రత్యేకించి, గిరంపేట సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా లోపాలు సంభవించినప్పుడు, ఎప్పుడైనా పగలు-రాత్రి తేడా లేకుండా తక్షణం స్పందించడం, సమస్య పరిష్కారం కోసం శ్రద్ధ చూపడం ద్వారా ప్రజల నమ్మకం సంపాదించుకున్నారు. డీఈ ముని చంద్ర మాట్లాడుతూ సామివేల్ పవన్ కేవలం విధుల్లో మాత్రమే కాదు, అత్యవసర పరిస్థితుల్లో కూడా తన ప్రాణాలను పణంగా పెట్టి విద్యుత్ మరమ్మతులు చేస్తారు. అలాంటి సిబ్బంది శాఖకు గర్వకారణమని అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొన్న సహచరులు, అధికారులు, స్థానిక ప్రజలు శామ్యేల్‌పవన్‌ను శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పని చేయడం అంటే కేవలం ఉద్యోగం కాదు, అది ప్రజల భద్రత, సౌకర్యానికి బాధ్యత. భవిష్యత్తులోనూ ఇదే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



# ఘనంగా ఆడి కృత్తిక ఉత్సవ వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పాతపేట, కమతమూర్ క్రాస్ బైపాస్ రోడ్డులో నెలకొనియుండు శ్రీ ప్రసన్న బాల సుబ్రమణ్య స్వామి దేవస్థానం 11వ ఆడికృత్తిక ఉత్సవ వేడుకలను మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు బాల సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పుష్పల్లిక, భానువేడుకలు, పలకవాద్యం, పంబ వాద్యము, కోలాటాలు, సేవగాండ్లట తదితరి కార్యక్రమాలను అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, మంజునాథ్ ,తిరుపతి గంగమ్మ దేవస్థానం డైరెక్టర్ వినయ్, ఎన్.బి.కె సురేష్, రాజా, బాలసుబ్రమణ్య స్వామి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతి మహోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

నందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, సర్దార్ బిరుదాంకితుడు విప్లవ నాయకుడు డాక్టర్ సర్దార్



గౌతు లచ్చన్న 116వ జయంతి మహోత్సవం సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి బి.సి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సంఘ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ నివాళులు అర్పించారు. డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడని, విశాఖపట్నం జిల్లాకు చెందినవారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, గౌతు లచ్చన్న సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. విప్లవ నాయకుడు అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారన్నారు. ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం సంక్షేమ సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాజిక



న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన "విప్లవ నాయకుడిని" గుర్తించి మొదటి సారి రాష్ట్ర వ్యాప్తంగా ఆయన జయంతి ఉత్సవాన్ని నిర్వహించు కోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య,



అసిస్టెంట్ బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోత్స్న,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రమేష్ బాబు, తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, సంఘ నాయకులు కిరణ్, వెంకట మణిబాబు, బీసీ సంఘ నాయకులు మనుశేఖర్,మల్లికార్జున, రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నికల కొండపై పోటెత్తిన భక్తజనం

### ప్రత్యేక అలంకరణలో శ్రీవల్లి దేవా సమేత సుబ్రహ్మణ్య స్వామి భక్తులకు దర్శనం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెనుమూరులోని కన్నికల కొండ పై వెలసిన శ్రీవల్లి దేవిసేనసమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.



శనివారం ఉదయం సుప్రభాత సేవ నుండి ఆలయంవుాల విరాట్ అయిన వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను ఘనంగా చేపట్టారు. అర్చకులు గుంటూరు తారక రామశర్మ, శివ



రామశర్మలు వేద మంత్రోచ్చారణ మధ్య స్వామివారికి ప్రత్యేక సుగంధ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. మండలంలోని చుట్టు పక్కల గ్రామస్తులు కావిడి చెల్లింపులను హరోహర నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం, ఆలయ నిర్వాహ కులు ఆలయంవద్ద ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిల్లు, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటుచేశారు. కనికలకొండపై జరుగుతున్న ఆడికృత్తిక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెనుమూరు ఎస్సై వెంకట నరసింహ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పోలీస్ కానిస్టేబుల్‌కు ప్రశంసా పత్రం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ షేక్ ఫయాజ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పరేడ్ గ్రౌండ్‌లో ఉత్తమ ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రొంపిచెర్ల మండలం, బొమ్మయ్యగారి పల్లె గ్రామపంచాయతీ, రొంపిచెర్ల క్రాస్‌కు చెందిన షేక్ ఫయాజ్ అన్నమయ్య జిల్లా, రాయచోటిలో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం లభించిందన్నారు. షేక్ ఫయాజ్ మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రం అందుకోవడం మరింత బాధ్యతను పెంచిందన్నారు.




# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

సి.కృష్ణయ్య. బాధితులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కమిటీలు వేసి ఆస్తులు వెరిఫికేషన్ చేస్తున్నది అని బాధితులు ఎవ్వరు భయపడవలసిన పనిలేదన్నారు. మనందరం కలిసి కృషి చేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలు కాలయాపన చేయకుండా సమస్యని ఒక కాలపరిమితి లోపల పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి బాధితులుగా మీరందరూ కూడా భాగస్వాములు కావాలని బాధితులను కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కమిటీలు వేసి సమస్యపరిష్కారం చేయడానికి ముందుకు వచ్చినందు కు ప్రభుత్వమే అభినందనలు తెలియజేశారు ప్రభుత్వం ఒక కాల పరిమితులు ఈ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో అసోసియేషన్ తీసుకున్నటువంటి నిర్ణయానికి అందరూ కలిసి రావాలని కోరడం జరిగింది.

# సుబ్రహ్మణ్య స్వామి సేవలో ఎమ్మెల్యే కోనేటి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** ఆడికృత్తిక పర్వదినాన్నిపురస్కరించుకొని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ ఈఓ, అర్చకులు స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజల చేసి ఎమ్మెల్యేకు దర్శనభాగ్యం కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరుపడై క్షేత్రాలలో ఒకటైన తిరుత్తణి ఆలయం తరువాత ఈ ప్రాంతంలోని రామగిరి ఆలయం గొప్ప ప్రాచుర్యం పొందిందని, ప్రతి ఏటా ఆడికృత్తిక తెప్పోత్సవాలకు వేలాది సంఖ్యలో ఆలయానికి వచ్చి భక్తులు కావళ్ళు చెల్లించి సామి,అమ్మవార్ల తెప్పోత్సవాల్లో పాల్గొనడమే ఇందుకు నిదర్శన



మన్నారు. కొండ పై ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి రోడ్డు నిర్మాణం చేసి, వాహనాలు వెళ్లే విధంగా చేసే ప్రతిపాదన ఉందని, తద్వారా ఆలయం మరింత అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీకృజన్మాష్టమి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ



సమేతంగా ఇస్కాన్‌కు విచ్చేసి కమల మందిరంలోని అష్ట సకుల సమేత శ్రీకృష్ణుల వారిని దర్శించుకున్నారు. ఇస్కాన్ ప్రభువులు డాలర్స్ దివాకర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. హరే కృష్ణ నామం సర్వపాప



హరణం అన్నారు. ప్రతి ఏడాది ఇస్కాన్‌లో అత్యంత వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతున్నాయని తెలియజేశారు. శనివారం కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకోవడం తమ అదృష్టమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలియజేశారు.





# పెంచలకోన వద్ద 4 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**- ఎర్రచందనం స్మగ్లర్ అరెస్టు**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా పెంచలకోన వద్ద నాలుగు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీలు వీ శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్‌ల మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్ టీమ్ నెల్లూరు జిల్లా రాపూరు సమీపంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. పెంచలకోన వద్ద ఈదల చెరువు వద్ద కొంతమంది వ్యక్తులు కనిపించారు. వారిని చుట్టుముట్టే సమయానికి కొందరు అక్కడి నుంచి పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతని సమీపంలో నాలుగు ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆ వ్యక్తిని నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ వ్యక్తితో పాటు ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు సేవా కేంద్రాలను సంప్రదించండి

**యాదమరి, మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకంలో ప్రయోజనం అందని రైతులు తమ ఆధార్ కార్డు,భూమి పాసుపుస్తకాలు తో సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని మండల ఏవో దీపా ఒక ప్రకటనలో అన్నారు.రైతులు తమ ఫిర్యాదులను సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.ఈ పథకం కోసం ఆధార్ మరియు భూ లింకేజీకి సంబంధించిన సమస్యలను రెవెన్యూ స్థాయిలో పరిష్కరించుకోవాలని సూచించారు.రైతులు తమ వివరాలను ఈనెల 20 లోపు నమోదు చేసుకోవాలని చెప్పారు.ప్రతీ ఒక్క రైతు తాము పండించిన పంటలను ఈ క్రాప్ లో నమోదు చేయాలన్నారు.ఇటీవల బదిలీపై వెళ్లిన సిబ్బంది స్థానంలో కొత్త వారు భాధ్యతలు స్వీకరించారని అన్నారు.

## రేపటి నుంచి సంస్కృత వర్సిటీలో చతురాగమ సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ ఆగమ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి రెండు రోజుల పాటు చుతురాగమ జాతీయ సదస్సు నిర్వహించన్నుట్లు ఆగమ విభాగాధ్యక్షులు ప్రొఫెసర్ విష్ణుభట్టాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదుస్సులో నాలుగు ప్రధాన ఆగమాల గ్రంథాల విశిష్టత, గ్రంథ ముద్రణ, ఆగమాల తత్వ విచారణ, పరిశోధనాంశాలపై పలువురు విద్యాంసులు హాజరై ప్రసంగస్తారని తెలియజేశారు. పలు రాష్ట్రాల నుంచి ఆగమపండితులు, పరిశోధకులు సుమారు 40మందికి పైగా జాతీయ సదస్సుకు హాజరుకానున్నట్లు తెలిపారు.

## శివాలయం ఆలయంలో పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** శ్రీ శిష్ట సౌందర్యవల్లి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు చింత తోపు గ్రామస్తులు ద్వారా శ్రీ వల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్య స్వామి కి అభిషేకము, అలంకారము చేయడం జరిగినది. చింతోపు గ్రామస్తులు హరో హర, హరో హర, నామ సంకీర్తనతో మేళ వాద్యాలతో, ఆటపాటలతో, సాంప్రదాయబద్ధంగా వారి యొక్క మొక్కుబడును నెరవేర్చుకొని ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా జరిపించారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యత అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం, మూడవ శనివారంన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం తొట్టం బేడు మండలం, కాసరం పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి ,ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, గంధం శ్రీను, నవీన్, రమేష్ బాబు, మనీ, ప్రభాకర్, కల్లిపూడి వెంకటేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఆ కోర్సులకు కోతలు పెట్టారు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యా సంస్థలు, యూనివర్సిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న దూరవిద్య, సార్వత్రిక విద్యా కేంద్రాలలో పలు కోర్సులకు ప్రవేశాలు చేపట్టరాదని యూజీసీ ఆదేశించినట్లు తెలుస్తోంది. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో సిఫార్సుల మేరకు త్వరలో ఆయా వర్సిటీలకు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఆదేశాలు జారీ చేయనుంది. ఈ విద్యా సంవత్సరం నుంచే సంబంధిత కోర్సులపై నిషేధం విధించనుంది. ఇందులో ప్రధానంగా సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రీషియన్ సైన్స్, బయోటెక్నాలజీ, క్లినికల్ న్యూట్రీషియన్ వంటి ఆరోగ్య సంరక్షణ కోర్సులను దూరవిద్య ద్వారా అందించరాదని నిషేదం విధించనుంది.








# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించేలా అర్జునుడికి జీవిత సత్యాలను తెలియజేసిన గొప్ప వ్యక్తిత్వ వికాస గ్రంథమైన భగవద్గీతను బోధించిన జగద్గురువు శ్రీకృష్ణుడు ఉత్తమ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు తెలిపారు. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాల పక్కన ఉన్న శ్రీకృష్ణ మందిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దివ్యాశీస్సులు అందించమని ప్రార్థించారు. ధర్మ సంస్థాపనార్థం భువిమీద అవతరించి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ గావించిన అవతార పురుషుడైన శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతతో రాజనీతి, స్నేహధర్మం, స్వజన రక్షణ, శాంతి, బోధించి జగద్గురువుగా వినుతికెక్కాడని ప్రస్తుతించారు. సమస్త జీవుల పట్ల, ప్రకృతి పట్ల శ్రీకృష్ణుడు చూపించిన ఆదరణ మనిషి కర్తవ్యాన్ని బోధిస్తుందని, గోవుల కాపరిగా వాటిని సంరక్షించిన తీరు మరింత ప్రత్యేకంగా చెప్పుకోవాలని, నేటికీ శ్రీకృష్ణుడి ప్రతిమలో చాలా చోట్ల గోవు మనకు కనిపించడం జీవులతో శ్రీకృష్ణుడికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి డా.జి.దశరధాచారి,వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి మండలం మాజీ అధ్యక్షుడు కామేష్ యాదవ్,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నారాయణ యాదవ్,రామకృష్ణ యాదవ్,దొరైరాజ్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, రాఘవులు యాదవ్, సుధాకర్, బత్తెయ్య, సుబ్బు,సోమశేఖర్, మురగయ్య, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

### నాయుడు పేటలో

**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రామ మందిరంలో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రామ మందిరంలో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. మహిళలు పసుపు కుంకుమలతో, పూలతో శ్రీకృష్ణునికి పూజలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలారి రాజశేఖర్, సంచి కిష్టయ్య, పొట్లపూడి రాజేష్, ధనంజయ, యాదవ సంఘం నాయకులు సాయిరాం కిషోర్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, జనార్ధన్ యాదవ్ , బందిలి లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

### యాదమరిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ కృష్ణ దేవాలయాలలో, గృహాలలో స్వామి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నల్లనయ్య కోసం ఇంటి ముందు రంగవల్లులు వేసి చిన్నారులను చిన్ని కృష్ణుడిలా ముస్తాపు చేసి మురిసిపోయారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం చిన్నారుచే ఉత్సాహంగా ఉట్టికొట్టించారు.

### కోట చిన్మయా మిషన్‌లో



**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామంలోని చిన్మయ మిషన్ ఆవరణంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోకలాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు శ్రీకృష్ణ రాధా వేషధారణలతో అలరించడంజరిగింది. అర్చకులు చేత గో పూజ, స్వామి వారికి అభిషేక కార్యక్రమం సుదర్శన హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అమ్మగారు నిర్మలానంద మయి రాధాకృష్ణుల పాటలతో అలరించి భగవద్గీత యొక్క విశిష్టతను తెలియపరిచారు. పై కార్యక్రమాలు సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ దాతృత్వంతో చిన్మయా మిషన్ సౌజన్యంతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమరసతా సేవ ఫౌండేషన్ వారి తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ వాసు, చేవూరు శ్రీనివాసులు, నాసిన శ్రీనివాసులు, సుబ్బారావు, సమరత సేవ సంఘం అధ్యక్షులువెంకట రమణారెడ్డి, చిన్మయ మిషన్ కమిటీ సభ్యులు తన్నీరు సునీత, కోటప్పకొండ ఆశ్రమం స్వామిని నిర్మలానంద, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

### రేస్ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చింతవరంలో వున్న రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ను ఎంతో ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థుల గోపిక మరియు శ్రీకృష్ణుడు వేషధారణలో అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు గొప్ప దార్శినుడని విలువలు కలవాడని, భగవద్గీత ద్వారా ఈ ప్రపంచానికి ఒక గొప్ప సందేశం ఇచ్చాడని, ప్రపంచ దేశాలు భగవద్గీతను అనుసరిస్తున్నాయని పిల్లలకి తెలియపరిచారు. అంతేకాకుండా శ్రీకృష్ణుడు గొప్ప టీచర్, ఫిలాసఫర్ఆర్కిటెక్ట్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :**



శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయం మొదటి గేటు సమీపంలో ఉన్న సప్త గోకులంలో శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు పూజలు నిర్వహించారు. ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు.

### రొంపిచెర్లలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీకృష్ణాష్టమి పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు శ్రీకృష్ణుడు, గోపికమ్మ ల వేషధారణ లు వేసారు. రొంపిచెర్లలో శ్రీకృష్ణుడు, గోపికమ్మ వేషంలో చిన్నారులు అలరించింది. రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీ, సాయిబాబా గుడి వీధిలో దేవులపల్లి అశోక్ కుమార్ రెడ్డి కుమారుడు కార్తికేయ రెడ్డి శ్రీకృష్ణుడి వేషంలో అలరించగా, కృష్ణమూర్తి కాలనీకి చెందిన పులి అఖిల్ బాబు, ఉష ల కుమార్తె తీషికృతి కి కృష్ణాష్టమి సందర్భంగా గోపికమ్మ వేషధారణ వేశారు.











## అనుమతులు వచ్చేనా...అడ్మిషన్లు జరిగేనా!

**- డిగ్రీ, పీజీ అడ్మిషన్ల ప్రక్రియపై విద్యార్థుల ఆవేదన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేది ఎప్పుడు... అడ్మిషన్లు జరిగేది ఎప్పుడో వచ్చేనా అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్లపై ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి నుంచి అనుమతులు రాకపోవడంతో విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెమిస్టర్ విధానంలో కొనసాగుతున్న పీజీ, డిగ్రీ కోర్సులకు తొలిసెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ నెలలో జరగాల్సి ఉంది. ఇప్పటి వరకు ప్రవేశాలు ప్రారంభం కాకపోవడంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు అయోమయంలో పడ్డారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహిస్తున్నారు. డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా పీజీసెట్-2025 ప్రవేశాల ప్రక్రియపై ఉన్నత విద్యామండలి ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

## తండ్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొడుకు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** జన్మదిన శుభాకాంక్షలు నాన్న అంటూ మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి తన తండ్రి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణా రెడ్డికు హృదయపూర్వకంగా ప్రేమానురాగాలతో శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శిరసనంబేడు గ్రామంలో వారి నివాసం వద్ద కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కె. సునీల్, సురేష్ రెడ్డి, చెంచయ్య, నవీన్, కిరణ్ వెంకటాద్రి తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంసీలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్లో 2028 విద్యా సంవత్సరానికి గాను 8వతరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో 7వ తేదీ డిసెంబర్లో ప్రవేశ పరీక్ష నిర్వాహించబడుతుందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు 02వతేదీ జూలై 2013 నుంచి 01 జనవరి 2015 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు అని, ప్రవేశ పరీక్ష విధానం, ధరఖాస్తులు వంటి సమాచారంకు 9399976999, 8688888802, 03 ఈ కింది ఫోన్ నంబర్ల లేక వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ అండ్ మిలిటరీ పోటీ పరీక్షల సమాచార కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడి కృత్తిక వచ్చిన భక్తులకు దాదాపు పదివేల మందికి పైగా కీళ్లపూడి నారాయణరెడ్డి, వారి కుటుంబ సభ్యులు ముత్తు మునుస్వామి రెడ్డి, దేవా రెడ్డి, మహాలక్ష్మమ్మ, కర్పురెడ్డి బాలకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గుడిమల్లం పురవీధుల్లో విహరించిన కార్తికేయుడు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ఆడికృత్తిక సందర్భంగా శ్రీ పరుశు రామేశ్వర స్వామి దేవస్థానంలో షణ్ముఖుడు శనివారం గుడిమల్లం పురవీధులలో అంగ రంగ వైభవముగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరినాయుడు. ఆలయ కార్యనిర్వహణ అధికారి రామచంద్రా రెడ్డి, రాష్ట్రీయ సేవ సమితి రాసు వెంకటరత్నం నాయుడు, శ్రీ పద్మనాభ నాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల కృష్ణ ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక శ్రీనగర్ కాలనీ గిరింపేట నందు గల శ్రీ వేణుగోపాల కృష్ణ దేవస్థానంలో శనివారం 29వ వార్షిక కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచ్చేశారు. ఆలయ ధర్మకర్త వరదరాజుల యాదవ్, మధు గోకుల్ యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కృష్ణాష్టమి పండుగ సందర్భంగా స్వామికి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోపూజ అభిషేకం, అర్చన కళ్యాణోత్సవం అన్నదానం, ఉట్టి, పుష్ప పల్లకి సేవ ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎన్ వెంకటేశులు, కే ప్రభాకర్, ఏం రాజేంద్ర బాబు, ఎం కోదండ మందడి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంలో వలస కార్మికుడి మృతి



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** కోళ్ల ఫారంలో వలస కార్మికుడు ఆకస్మికంగా మృతి చెందిన సంఘటన శనివారం చౌడేపల్లి మం డలంలో చోటుచేసుకుంది. మండలంలోని కాకతి పంచాయతీ సమీపంలో ఓ ప్రైవేటు కోళ్ల ఫారం ఉంది. ఆ కోళ్ల ఫారంలో గత మూడు సంవత్సరాలుగా చత్తీస్గడ్‌కు చెందిన వలస కార్మికుడు నందకుమార్ యాదవ్ (35) పనిచేస్తున్నాడు. శనివారం మూర్ఛ వ్యాధి రావటం రావడంతో కోళ్ల ఫారం లో పనిచేస్తున్న కూలీలు అతన్ని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు.

# గొర్రెల మందపై చిరుత దాడి


**- ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకున్న అంకాలమ్మ కొండ చుట్టుపక్కల గ్రామ ప్రజలు**

**- చిరుత దాడిలో ప్రాణాలకు తెగించి గొర్రె పిల్ల ప్రాణాలు కాపాడిన సునీల్**



**చౌడపల్లి రూరల్, మేజర్ న్యూస్:** గొర్రెల మందపై చిరుత దాడి చేసి ఏడు గొర్రెలు కనిపించకుండా పోయిన సంఘటన శనివారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. పంచాయతీ కేంద్రమైన ఆమెని గుంటకు చెందిన ప్రభాకర్, సయ్యద్ భాషల సమీపంలోని అంకాలమ్మ కొండకు తమ గొర్రెల మందను తరలించారు. కొండపైకి ఎక్కుతూ గొర్రెలు మేస్తుండగా ఒక్కసారిగా చిరుత వాటిపై దాడి చేసింది. ఈ దాడిలో ఓ గొర్రె కాపరి అయిన సునీల్ ఒక పిల్ల గొర్రె ను కాపాడిన ప్రయత్నంలో మరో ఏడు గొర్రెలు కనిపించకుండా పోయాయి. గత రెండు నెలలుగా చిరుత సంచారం ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం జూదంలా మారిన ప్రస్తుత సమయంలో గొర్రెల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో చిరుత తమ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోందని ఇకనైనా సంబంధిత అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకొని చిరుత నుంచి తమ పశు పాడి గొర్రెల సంపదను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

## శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రం ప్రకారం శని నివారణ, శాంతి హెూమం, గణపతి హెూమం, నివారణ చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం, గణపతి హెూమం, చండీ హెూమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## హర్ ఘర్ తిరంగా విజయవంతం

**- పేరుపేరునా బిజెపి నాయకుల ధన్యవాదాలు, కృతజ్ఞతలు**

**- మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోదీ సూచనలుతో 15న పంద్రాగస్తు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను గత వారం రోజులు నుంచి బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సహాయ సహకారాలతో తిరుపతి జిల్లాలో 47 మండలాల్లో తిరంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి తిరుపతి జిల్లా నందు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు పేరుతో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాలు ఎగురవేసి వందన సమర్పణ చేయడం జరిగింది. ప్రతి మండలాల పరిధిలో తిరంగా ర్యాలీలు అంగరంగ వైభవంగా అంబరాన్నితాకే విధంగా మువ్వన్నెల జెండాలు చేత పట్టుకొని పురవీధుల్లో త్రివర్ణమయంతో కోలాహలంగా ర్యాలీలు నిర్వహించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేసిన తిరుపతి జిల్లా బీజేపీ నేతలు సామంచి శ్రీనివాస్, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కోలా ఆనంద్, ముని సుబ్రమణ్యం, అజయ్, ఎస్ ఎస్ నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంతి రాజు, ప్రసాద్ చౌదరిలతో పాటు బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీకృష్ణ మందిరంలో పుష్పయాగం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ కృష్ణా మందిరంలో పుష్పయాగం శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. ఉభయ దాతలు ఏపీ ఎన్ జీ ఓ ఎస్ శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చల్లా. చెంచురత్నం యాదవ్ శ్యామల దంపతులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదోయుక్తం పుష్పయాగం చేపట్టారు. ఆలయంలో శ్రీ కృష్ణా స్వామి మూల విరాట్ కు విశేష అలంకారం చేసి పూజలు జరిపారు. వివిధ రకాల పుష్పాలతో అర్చనలు చేస్తూ వేద మంత్రోచ్చరణల నడుమ మంగళ వాయిద్యాలు, భక్తులు గోవింద నామ స్మరణలు చేస్తూ పుష్ప యాగం నిర్వహించారు. సుమారు టన్ను పుష్పాలుతో పుష్ప యాగం నిర్వహించారు. భక్తులు పుష్పయాగంను తిలకించి ఆధ్యాత్మిక తన్మయంతో పులకిస్తూ గోవింద నామ స్మరణలు చేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రణమిల్లి పరవశించారు.

## విశ్వరూప దర్శనంలో శ్రీ కాలభైరవ స్వామి



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసివున్న ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శనివారం అష్టమి పర్వదినాన ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి. పాలు, పెరుగు ,పంచామృతం, పన్నీరు, తేనె, సుగంధద్రవంతో స్వామివారికి విశేషముగా అభిషేకాలు జరిగాయి, అభిషేకా అనంతరము వడ మాలలు నిమ్మ పండు మాలలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉభయ దారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. దర్శనము తదుపరి భక్తులందరికీ వివిధ రకములైన ప్రసారములు నిర్వాహకులు పంపిణీ చేయడం జరిగింది.

## జనసేన నేత అట్ల కృష్ణారావు జన్మదినం వేడుకులు



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** వర్ధిల్లు వెయ్యేళ్లు.. జీవించు నూరేళ్లు.. తరించే నీ వాళ్ళ స్మరిస్తూ అయినోళ్లు. నేలతల్లి గొంతు ఎత్తి పల్లెల్లన్నీ పల్లవించి తెలిపినాయి నీకు ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ జనసేన నేతఅట్ల కృష్ణారావు జన్మదినం. మేరీ వృద్ధాశ్రమంలో సంబరంగా సాగింది. నాయుడుపేటలోని మేరీ వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యావసర సరుకులతో పాటు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. మేరీ వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అట్ల కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గిండి సతీష్, బాలు శెట్టి, శేఖర్, సుమతీ రావు, శ్రీను, మహేష్, మున్నా, విను, కళ్యాణ్‌లు ఉన్నారు.

# తిరుమలలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో శనివారం గోకులాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. గోగర్భం డ్యామ్ చెంతగల ఉద్యానవనంలో కాళీయమర్ధనుడు అయిన శ్రీకృష్ణునికి ఉదయం పంచాభిషేకాలు చేశారు. అనంతరం అక్కడ ఉట్లోత్సం నిర్వహించారు. ఆ తరువాత ప్రసాద వితరణ జరిగింది. ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద రాత్రి 8 నుండి 10 గంటల నడుమ శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి,శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, శ్రీకృష్ణ స్వామివారికి ఏకాంతంగా తిరుమంజనం, ద్వాదశఆరాధన నిర్వహిస్తారు. అనంతరం ప్రబంధ శాత్తుమొర, గోకులాష్టమి ఆస్థానం ఘనంగా చేపడతారు. కాగా, ఆదివారం తిరుమలలో సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల మధ్య అత్యంత వైభవంగా ఉట్లోత్సవం నిర్వహిస్తారు. మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ ఈ ఉట్లోత్సవాన్ని తిలకిస్తారు. ఈ కారణంగా ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.



## తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామికి
# టీటీడీ తరఫున శ్రీవారి సారె

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శనివారం శ్రీవారి సారె సమర్పించారు. ఆలయ మర్యాదలతో తిరుత్తణి ఆలయ చైర్మన్ శ్రీధర్, తమిళనాడు దేవాదయశాఖ జాయింట్ కమిషనర్ రమణి టీటీడీ చైర్మన్‌కు స్వాగతం పలికారు. మంగళవాయిద్యాల నడుమ చైర్మన్ బీ.ఆర్.నాయుడు టీటీడీ తరఫున పట్టు వస్త్రాలను తిరుత్తణి దివ్య క్షేత్రంలో "తనీకేసన్"గా పూజలందుకునే సుబ్రహ్మణ్యస్వామివారికి సమర్పించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దర్శన అనంతరం ఆలయ అర్చకులు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు ఆశీర్వచనం అందించి, పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ టీటీడీ తరఫున సుబ్రహ్మణ్యస్వామివారికి శ్రీవారి పట్టువస్త్రాలను సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. ఆడికృతిక పర్వదినం సందర్భంగా లక్షలాది మంది భక్తులు తిరుత్తణి చేరుకుంటున్నారని, భక్తులందరికీ స్వామివారి అనుగ్రహం లభించాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.





# గంజాయి విక్రేతలు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పోలీసులకు అందిన సమాచారం మేరకు తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామ సమీపంలో తెలుగు గంగ కాలవ దగ్గర గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను తొట్టంబేడు పోలీసులు అరెస్ట్ చేశారు. గంజాయి విక్రయిస్తున్న సలీం. అల్లా బకాష్ ఇద్దరు వ్యక్తులు 20 కేజీలు గంజాయిని ప్యాకింగ్ చేస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది, వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని తొట్టంబేడు పోలీసులు తెలిపారు.





# కల్యాణ వెంకన్నకు ప్రత్యేక పూజలు

### వేలాదిగా స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కోనేటి వద్ద వెలిసిన కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రావణ మాసం నాలుగవ శనివారం సందర్భంగా ఆలయానికి భక్తులు బారులు తీరారు



స్వామి వారిని ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యార్చనలు జరిపి స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు త్వరితగతిన దర్శనం జరిగే విధంగా ఆలయ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి క్యూలైన్లను పర్యవేక్షించారు. భక్తులకు తాగునీరు, దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి. పుంగనూరు సీఐ సుబ్బరాయుడు ఆదేశాలతో పోలీసు సిబ్బంది పాదచారులకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేశారు.



**భక్తులకు విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు సేవలు**

ప్రతి శనివారం సాయంత్రం ఆలయంలో విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేవారు. అదేవిధంగా ఈ శనివారం నాడు కూడా భక్తులకు లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, అర్చకులకు, ఆలయ సిబ్బందికి పంచలు అందజేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నాం

### ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పాకాల మండలం ఊట్లవారిపల్లి ఆనంద గిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి 77వ ఆడికృతక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దగ్గరుండి కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి పర్యవేక్షిస్తున్నారు ఎమ్మెల్యే పులివర్తి నాని భక్తులకు తాగునీరు, మజ్జిగ, లడ్డు, అన్న దానం కార్యక్రమాలను కూటమి ప్రభుత్వ నాయకులు ఆలయ అధికారులతో దగ్గరుండి భక్తులకు సౌకర్యాలను ఎమ్మెల్యే చూస్తున్నారు. విద్యుత్ దీపాలంకరణతో, వివిధ రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక శ్రద్ధ వహించారు. లడ్డు ప్రసాదాల వితరణను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులతో, అధికారులతో కలిసి దగ్గరుండి చేశారు. ఆలయ పరిసరాలు శానిటేషన్, ప్రత్యేక వైద్య సిబ్బంది, పోలీసు యంత్రాంగంతో భద్రతా పరిచర్యలు చేపట్టారు. బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలంకరణతో, వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.









# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు | డీజే వినియోగం నిషేధం | నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**






**నాయుడుపేట,మేజర్ న్యూస్** వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించు కోవాలని వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించు కోవచ్చు. అయితే, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ఇతరుల మనోభా వాలను దెబ్బతీసేలా, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వేడుకలు నిర్వహించకూడదని డీఎస్పీ చెంచుబాబు స్పష్టం చేశారు. వినాయక విగ్రహాల ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ నిబం ధనలు పాటించాలని, పోలీసులకు సహకరిం చాలని ఆయన కోరారు. వినాయక విగ్రహాలను మున్సిపాలిటీ అధికారులు నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలన్నారు. నిమజ్జన ఊరేగింపుల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాలను కూడా ప్రముఖ స్థలాలలో ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

**వినాయక ఉత్సవాలకు**
**అనుమతులు తప్పనిసరి: సీఐ బాబి**

వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి అనుమతులు తప్పక తీసుకోవాలని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ బాబి మాట్లాడుతూ పోలీస్ నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతి క్యూఆర్ కోడ్ పత్రాన్ని మందిరం ఆవరణంలో అతికించాలన్నారు. నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ వ కమిటీ నిర్వాహకులు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చవితికి అనుమతులు తప్పనిసరి.. సీఐ సంగమేశ్వరరావు



**ఓజిలి ,మేజర్ న్యూస్** వినాయక చవితి విగ్రహాలు, మండపాలు వంటి వాటి ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం ఓజిలి మండలంలోని పోలీస్ స్టేషన్లో ఓజిలి ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ సంగమేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు ఆదేశాల మేరకు ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వినాయక విగ్రహాల ప్రతిష్టాపన నుండి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలందరూ సురక్షితంగా, ఆనందంగా, శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు

# వైభవంగా ఆడికృత్తిక ఉత్సవములు

**సత్యవేడు మేజర్ న్యూస్:** శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు ఆడికృత్తిక సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఉదయం పంచామృతములతో మహాభిషేకం చేసి ధూపదీప నైవేద్యముల సమర్పించడం జరిగినది.సాయంత్రం ప్రదోష మండపం నందు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఉత్సవమూర్తులకు వివిధ పుష్పాలతో అలంకరణ చేసి ఆలయ ప్రాకారోత్సవ కార్యక్రమం అనంతరం సురుటుపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా ఊత్తుకోటకు చెందిన శ్రీ కాళికాంబల్ స్వీట్స్ బేకరీ యజమానులు శ్రీ కాణిముత్తు రేవతినాగరాజుప్రియ వారు ఉభయదారులుగా వ్యవహరించారు. వీరికి ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి తీర్ధ ప్రసాదములు అందించడం జరిగినది.





# ఘనంగా ఆడికృత్తిక, కృష్ణాష్టమి వేడుకలు

**అందరూ బాగుండాలని స్వామిని వేడుకున్న ఎమ్మెల్యే**

**పలమనేరు మేజర్ న్యూస్**
పలమనేరులో ఆడికృత్తిక, కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలమనేరు మున్సిపల్ పరిధిలోని టీ.ఎస్ అగ్రహారంలో వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజలలో పాల్గొని స్వామివారిని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు విరివిగా కురిసి రైతులు మంచి పంటలను పండించాలని అదేవిధంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా చూడాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయం వద్ద టీడీపీ నేతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.బి.సి కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, శ్రీధర్, ఖాజా, బి.ఆర్. సి కుమార్, నాగరాజు,అమరనాథ రెడ్డి, మదన్, రూపేష్, జగదీష్, హరీష్, సుధాకర్, శ్రీనివాసులు, విజయ్, సుబ్రహ్మణ్యం, నదీమ్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌పురం మండలంలోని ఆరిమాకుల పల్లి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయంలో సర్పంచ్ దామునాయుడు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయము స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరిం చారు. అలాగే వేదమంత్రాల నడుమ రాధాకృష్ణుల కళ్యాణోత్సవము నిర్వ హించారు. అనంతరం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉట్టిని యువ కులు ఉత్సాహంగా కొట్టి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు దీనికి ఉభయ దారులుగా వేణునాయుడు, బాబునాయుడు వ్యవహరిం చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు.

## అసాంఘిక కార్యకలాపాలపై నిఘా కెమెరాలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ సబ్ డివిజనల్ అధికారి నర



సింహమూర్తి ఆధ్వ ర్యంలో 1 టౌన్ సీఐ గోపి, 2టౌన్ సీఐ నాగార్జున రెడ్డి, బిన్ కండ్రిగ సిఐ తిమ్మయ్య, రూరల్ ఎస్సై నరసింహ, తోట్టంబేడు ఎస్సై బలరాం. పిఎస్ఐలు, సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది మొత్తం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా శ్రీకాళహస్తి బస్టాండ్ దగ్గర నుంచి వీఎం సర్కిల్ మొత్తం నాలుగు మాడవీధులు తిరిగి ట్రాఫిక్ అవాంత రాలు లేకుండా చేయడం జరిగింది. డ్రోన్ కెమెరాలతో అటవీ ప్రాంతము. కొండ ప్రాంతాలలో ఉన్నటువంటి అసాంఘిక శక్తులపై నిఘా ఉంచి బహి రంగంగా మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కగారిపేట గ్రామం నందు



శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. జగన్నాథస్వామికి ప్రత్యేక పూజలతో పాటు యుగధర్మమైన హరినామ సంకీర్తన యజ్ఞం, పంచామృత మహ సంఖ్యాభిషేకం నిర్వహించారు. విశేష హారతులు, ప్రవచ నాలు, కీర్తనలతో పాటు 108రకాల పిండి వంటలతో భోగా అర్పించారు. అనంతర సాంస్కృతిక ప్రదర్శనలో చిన్నారులు శ్రీకృష్ణ వేషదారణ, బృందావనం, రాధాకృష్ణుల ఉయ్యాల ఉత్సవంతో పాటు ఉట్టి మహోత్సవం నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో

## ఫిర్యాదులు పెట్టే ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో ఫిర్యాదులు పెట్టే శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేదప్రజలు ఏమైనాసమస్యలు కానీ, హాస్పిటల్ సిబ్బంది వల్ల ఇబ్బందులుగాని, హాస్పిటల్‌లో సౌకర్యాలు కల్పించడానికి గాని, ప్రజల యొక్క సలహాలు సూచనలు ఇందులో వేయగలరని తెలిపా రు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## చిత్తూరు జిల్లా జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఎంపిక

**పలమనేరు మేజర్ న్యూస్:** శాస్త్రీయ సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి.శాస్త్రీయ సమాజ నిర్మాణమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యంమనిజన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అన్నారు.జన విజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా మహాసభ శనివారం పలమనేరులోని సాయిమేధ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు దిగ్విజయంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ... సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలలో మూఢనమ్మకాలు సూడో సైన్స్ అశాస్త్రీయ భావజాలం విపరీతంగా ప్రచారం అవుతోందని వీటిని అరికట్టి శాస్త్రీయ సమాజం నిర్మించాలంటే యువత చురుగ్గా జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మరొక ముఖ్య అతిథి రచయిత పలమనేరు బాలాజీ మాట్లాడుతూ... వ్యక్తుల మధ్య సంబంధాలు అడుగంటు తున్నాయని అశాస్త్రీయత పెరిగిపోతుందని వీటిని అరికట్టి సమాజం మంచి మార్గంలో ప్రయాణించడానికి జనవిజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు.చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరమల గిరిధరమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాల చైతన్య గత సంవత్సరపు కార్యక్రమాల రిపోర్టును చదివారు. సెప్టెంబర్ లో 13,14 తేదీలలో విజయనగరంలో జరుగనున్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వార్షిక సమావేశం గోడపత్రికను రాష్ట్ర ఉపాధ్యక్షులు వైయస్ నాగేశ్వర్ ఆవిష్కరించారు.రాష్ట్ర కమిటీ సభ్యులు మిరాయి యుగంధర్ జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల గురించి వివరించారు. చిత్తూరు జిల్లా జన విజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఎంపిక తదుపరి రాబోయే రెండు సంవత్సరాలకు చిత్తూరు జిల్లా జనవిజ్ఞాన వేదిక నూతన అధ్యక్షులుగా అరుణ శివప్రసాద్ , ప్రధాన కార్యదర్శి గా మిరాయి యుగంధర్ బాబు, కోశాధికారిగా కర్మల గిరిధర్ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునిరత్నం, సుధాకర్, విజయ్ కుమార్, ఆనంద్ బెన్, సెల్వం, శ్యామల, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా యువత చందు జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తిజి పట్టణం వైఎస్ఆర్సిపి విద్యార్థి సంఘం నాయకుడు చందు జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి నివాస గృహంలో కార్యకర్తలు నడుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయుడు, వయ్యాల మనోహర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, అంకయ్య, పసల కృష్ణయ్య, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామికి ప్రత్యేక అలంకరణ

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పాతపేటలోని సంతాన వేణుగోపాల స్వామివారి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి బంగారు కవచంతో అలంకరణ చేసి వివిధ రకాల పుష్పాలతో చక్కగా అలంకరించారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ వాసుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గృహిణి నుంచి విద్యార్థిని, ఉద్యోగిని వరకు ప్రతి మహిళకు శ్రీశక్తి పథకం ఒక వరం

**- మంత్రి సత్యకుమార్ యాదవ్..**

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకం గృహిణి నుంచి విద్యార్థి వరకు తోపాటు ప్రతి మహిళకుఒక వరం మని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఎన్నిక్షల లో ప్రజలకు యిచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా స్త్రీ లకు ఉచిత బస్సు ప్రయాణం మహిళ భద్రతకుతతో పాటు ఆర్థికంగా స్వావలంబన బాటలు అన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే "స్త్రీ శక్తి" పథకాన్ని శుక్రవారం సాయంత్రం కాణిపాకం అగరంపల్లె ఆర్చి వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాద రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , కలెక్టర్ సుమిత్ కుమార్ , చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , లి"పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్"లి చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్,, చిత్తూరు మేయర్ ఆముద , చుడా చైర్మన్ కటారి హేమలత ,పలువురు ప్రజా ప్రతినిధులు , అధికారులు పూజలు చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులతో ప్రజాప్రతినిధులు కలిసి ప్రయాణించి, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మహిళల భద్రత, సౌకర్యం, ఆర్థిక శక్తివంతత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా గృహిణులు, విద్యార్థినులు, ఉద్యోగినులు అందరూ ప్రయాణ ఖర్చు భారం లేకుండా సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఇది కేవలం ఒక పథకం కాదు, మహిళ సాధికారతకు కొత్త అధ్యాయం" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, దీని ద్వారా మహిళలు స్వేచ్ఛగా, భయమేమీ లేకుండా ప్రయాణించే వాతావరణం ఏర్పడుతుంది" అని అన్నారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ..మా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని,'స్త్రీ శక్తి' పథకం మహిళల జీవన విధానాన్ని మార్చే శక్తి కలిగిన సంక్షేమ పథకం అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తం కానుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణి నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, బంగారుపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు ,యాదమరి సింగల్ విండో చైర్మన్ చిత్రనా యుడు, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మణినాయుడు, తవణం పల్లి క్లస్టర్ ఇంచార్జ్ సునీల్ చౌదరి, మాజీ జడ్పిటిసి లతా బాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ నాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిట్టెమ్మ ,చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## యానాదులకు ఉపాధి అవకాశం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనులకు ఆర్థికంగా చేయూతనిచ్చి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండాలన్న సంకల్పంతో చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వెంటనే తుంబ గ్రామపంచాయతీ యానాదుల సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో 30 సంవత్సరాలుగా తుంబ గ్రామపంచాయతీ లోని యానాదు ల కు అటవీ శాఖ అధికారులకు ఉన్న సమస్యలైనటు వంటి రిజర్వరుడు ఫారెస్ట్ లో ఉన్న సుమారు 45 ఎకరాల విస్తీర్ణం గల తుంబ కొత్త చెరువులో చేపలు పట్టుకుని జీవనం సాగించుకొనుటకు, జిల్లా కలెక్టర్ షెడ్యూల్ తెగలు సాంప్రదాయ అటవీ నివాసితుల అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 నిబంధనలు 2007 ను అనుసరించి జారీచేసిన చేపల పల సాయం హక్కు పత్రాలను ఈరోజు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ గార్ల చేతుల మీదుగా 50 మంది యానాది కుటుంబాల వారికి చేపల పల సాయం హక్కు కల్పిస్తూ జారీ చేసిన హక్కు పత్రాలను శనివారం అందించడం జరిగినది. ఈ సందర్భంగా చేపల పల సాయం అక్కుపత్రాలను అందుకున్న తుంబ గ్రామ యానాది సామాజిక వర్గం వారు (గిరిజనులు) సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కి, పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ కి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కి, బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ధరణి ప్రసాద్ గకి ,తుంబ గ్రామ సర్పంచ్ ఉష౹శ్రీ తుంబ కొత్తచెరువు నీటి సంగం చైర్మన్ మురళీమోహన్ కి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి, జిల్లా యానాదుల సంఘం నాయకులు తుంబ పాళ్యం గ్రామ ఉపసర్పంచ్ చైర్మన్ చిరంజీవి, తుంబ గ్రామ యానాదులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృతిక వేడుకలు

**- పుష్ప కావుళ్ళు మొక్కులు సమర్పణ**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృతి సందర్భంగా సుబ్రమణ్య స్వామి జన్మ నక్షత్రమైన కృతిక రోజున హరహర నామ స్మరణలతో ఆలయంలో మారుమోగింది. భక్తులు పాల కావిడి, పుష్ప కావిడి, పన్నీరు కావిడి, మయూర కావడి సమర్పించి నొక్కులు తీర్చుకున్నారు. పద్మ సరస్సు గిరిజన కాలనీకి చెందిన వారు స్వామి అమ్మలకు మంగళ వాయిద్యాలు మధ్య స్వామివారికి వరస ఊరేగింపు తీసుకొచ్చారు. రాత్రి స్వామి అమ్మవార్లు సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితులు మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను తెప్పలపై విహరించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఆడి కృతిక సందర్భంగా తిరుపతి ఆర్టీసీ డిపో, పుత్తూరు ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉభయ దాతలుగా కెళ్లపూడి నారాయణరెడ్డి, వారి కుమారులు ముత్తు మునస్వామి రెడ్డి, దేవా రెడ్డి మహ లక్ష్మమ్మ, కర్రెపరెడ్డి బాలకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు, కార్యనిర్వక కార్యదర్శి కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి యాదవ్, బిజెపి నాయకుడు రామ్ శెట్టి రాజశేఖర్, హేమంత్ రెడ్డి, రాధాకృష్ణ యాదవ్, వివిధ గ్రామానికి చెందిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నగిరి డిఎస్పి సయ్యద్ అహ్మద్, సీఐ హనుమంతప్ప గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో సీనియర్ జర్నలిస్టులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆడి కృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకొని కార్వేటినగరం లో వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సీనియర్ జర్నలిస్టులు పన్నూరు రవి, పుల్లూరు రఘునాద రెడ్డి, వినోద్, తిరుమలేష్‌లు శనివారం దర్శించుకు న్నారు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయం ఈవో కృష్ణ నాయక్ ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆడి కృతిక సందర్భంగా కుమారగిరి కొండ భక్తులతో నిండిపోయింది. హరో హర నామస్మరణతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

